రామోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

రామోజీరావు మృతి తీరని లోటు

జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

మంథని, జూన్ 9: రామోజీ గ్రూప్ అధినేత, సినీ నిర్మాత రామోజీరావు మృతి తీరని లోటని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం మంథని లోని రాజగృహలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడారు. ప్రపంచంలో అతిపెద్ద నిర్మాణ సంస్థ రామోజీ ఫిల్మ్ సిటీ, చిత్ర నిర్మాణ సంస్థ ఉషాకిరణ్ మూవీస్ ఇలా ఎన్నో ప్రజారంజక సమాజానికి ఉపయోగపడే వాటిని సృష్టించిన రామోజీరావు మృతి తీరని లోటన్నారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్ గౌడ్, బత్తుల సత్యనారాయణ, గర్రెపల్లి సత్యనారాయణ, మాచిడి రాజు గౌడ్, అడిచర్ల సమ్మయ్య, బాలయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మంథని రూరల్, జూన్ 9: మండలం లోని ఎక్లాస్‌పూర్‌లో బాధిత కుటుంబానికి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామానికి చెందిన తగరం వెంకటయ్య మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. వెంకటయ్య యన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ జడ్పీటీసీ తగరం సుమలత, బీఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, ఏగోలపు శంకర్ గౌడ్, బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, రాదండి శంకర్, బత్తుల సత్యనారాయణ, పాల్గొన్నారు.

బడిబాటలో బ్రోచర్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఓదెలలో బడి బాట

ఓదెల, జూన్ 9: ఓదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆదివారం గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలలోని సౌకర్యాలు, ఉచితంగా విద్యార్థులకు అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, విద్యా బోధనపై రూపొందించిన బ్రోచర్లను అందజేశారు. సర్కార్ బడికి పంపిస్తే అన్ని సౌకర్యాలు లభిస్తాయని వివరించారు. పిల్లలను ప్రభుత్వ బడికే పంపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎస్ ఎంసీ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు శోభారాణి, జాన్, రాములు, కళ్యాణి పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్-1 పరీక్ష

పెద్దపల్లి కమాన్: అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

ఫర్టిలైజర్‌సిటీ : పరీక్ష కేంద్రం వద్ద ఏర్పాట్లను తెలుసుకుంటున్న సీపీ శ్రీనివాస్

కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి కమాన్, జూన్ 9 : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రానికి హాజరైన అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు వివరాలను కలక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 14 కేంద్రాల్లో నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు మొత్తం 6098 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 4737 మంది పరీక్ష రాశారు. 78 శాతం హాజరు శాతం నమోదైది. 1361 మంది గైర్హాజరైనట్లు కలెక్టర్ వెల్లడించారు. పరీక్ష ముగిసిన అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌లో అదనపు కలెక్టర్ అరుణశ్రీ పర్యవేక్షణలో హైదరాబాద్ నుంచి వచ్చిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులకు సంబంధిత పరీక్షా మెటీరియల్ అందించారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీపీ

ఫర్టిలైజర్‌సిటీ/జ్యోతినగర్, జూన్ 9: గ్రూప్ 1 ప్రిలిమనరీ పరీక్ష గోదావరిఖనిలో ప్రశాతంగా ముగిసింది. పట్టణంలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లో 1,675 మంది అభ్యర్థులకు గాను 1,319మంది పరీక్షకు హాజరయ్యారు. పలువురు అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు ఆలస్యంగా అనుమతించలేదు. పరీక్ష కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ సందర్శించారు. బందోబస్తు ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ గదికి తరలింపుపై అధికారులకు సూచనలు చేశారు. సీపీ వెంట పెద్దపల్లి డీసీపీ చేతన, అడ్మిన్ డీసీపీ రాజు, గోదావరిఖని ఏసీపీ రమేశ్, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ అజయ్‌బాబు ఉన్నారు.

మంథని జేఎన్టీయూలో..

రామగిరి, జూన్ 9 : మంథని జేఎన్టీయూ కళాశాలలో గ్రూప్ - 1 ప్రిలిమినరీ టెస్ట్ ప్రశాంతంగా జరిగింది. ఇక్కడి సెంటర్‌లో 696 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 526 మంది హాజరయ్యారు. ప్లయింగ్ స్కాడ్‌తోపాటు గోదావరిఖని ఏసీపీ రమేశ్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు.

కేశోరాంలో గుర్తింపు సంఘం ఎన్నికలు

పాలకుర్తి, జూన్9: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు సోమవారం కార్మిక సంఘం నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. కర్మాగారంలో పనిచేస్తున్న 800 మంది కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం 25 ఏళ్లుగా రెండేళ్లకోసారి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఇందులో కర్మాగారంలో పనిచేసే కార్మికులు ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ పడుతుంటారు. పారిశ్రామిక ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా హోరాహోరీగా ఎన్నికలు జరుగుతాయి. ఈసారి కూడా బీఆర్ఎస్ నుంచి ఒక ప్యానల్, కాంగ్రెస్ నుంచి రెండు ప్యానల్ అభ్యర్థులు బరిలో ఉండే అవకాశం ఉంది. ఎన్నికల నిర్వహణకు యాజమాన్యం సమావేశం నిర్వహించి, నిబంధనలు, ఎన్నికల షెడ్యూలు ఖరారు చేయనున్నారు.

రెండేళ్లలో పూర్తిగా పనులు నిర్వహించాం

కేశోరాం కాంట్రాక్టు కార్మికులు తమకు అవకాశం కల్పించగా రెండేళ్లల్లో కార్మికులకు సంబంధించిన పనులు అన్ని పూర్తిగా నెరవేర్చామని తాజామాజీ అధ్యక్షుడు సూరసమ్మయ్య, ప్రధానకార్యదర్శి కాల్వ అంజయ్య పేర్కొన్నారు. పదవీకాలం పూర్తి పూర్తయిన కర్మాగారం ఆవరణలో ఆదివారం కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తన పదవీకాలంలో చేసిన పనులను వివరించారు.

కాంట్రాక్టు కార్మికసంఘం గుర్తింపు బరిలో ఉంటాం

కేశోరాం కాంట్రాక్టు, పర్మినెంటు కార్మికులకు 61 ఏళ్ల పదవీ విరమణ సాధిస్తామని కేశోరాం పర్మినెంటు యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి ఆదివారం పేర్కొన్నారు. బసంత్‌నగర్ ప్రెస్‌భవన్‌లో ఆదివారం ఆయన మాట్లాడారు. కేశోరాం కాంట్రాక్టు కార్మికసంఘం ఎన్నికల బరిలో నగునూరి రమేశ్(కేశోరాం కార్మికుడు) ప్రధానకార్యదర్శిగా బరిలో ఉంటున్నామని, కేశోరాం పర్మినెంటు, కాంట్రాక్టు కార్మికులకు 61 ఏళ్ల పదవీవిమరణ సాధిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో పర్మినెంటు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్వతవేణి శ్రీనివాస్‌యాదవ్, ప్రధానకార్యదర్శి దాడి మహేష్, నగునూరిరమేష్, ఇటిక్యాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపూర్ పెద్దచెరువును కాపాడాలి

జూలపల్లి, జూన్ 9: పెద్దాపూర్‌లోని పెద్దచెరువు అక్రమార్కుల ఆగడాలతో విస్తీర్ణం తగ్గుతున్నదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఓ వైపు క్వారీలు, మరోవైపు కొంత మంది రైతులు సాగు పేరుతో మట్టి తరలించి భూములు చదును చేసుకుంటున్నారని పేర్కొన్నారు. క్వారీ యజమానులు పనికిరాని బండరాళ్లు, మట్టిని పెద్దచెరువులో పడేయడంతో విస్తీర్ణం తగ్గిపోతుందని తెలిపారు. భవిష్యత్‌లో చెరువు ఉనికి ప్రశ్నార్థంగా మారనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు వంద ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పెద్ద చెరువుపై ఆధారపడి వెయ్యి ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారని వివరించారు. వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పెద్దచెరువును కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ నాయకులు తొగరు శ్రీనివాస్, సంకెండ్ల లక్ష్మణ్, ఉయ్యాల వెంకటేశ్, సీపెల్లి అంజయ్య, మద్దెల స్వామి, అరికోళ్ల శంకర్, కంకణాల లక్ష్మినర్సయ్య, అరికోళ్ల వెంకటేశ్, కల్లెపెల్లి ఉమేందర్, గుర్రం చంద్రయ్య పాల్గొన్నారు.

పరామర్శ

జూలపల్లి, జూన్ 9 : కుమ్మరికుంటలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దొంత తేజ తల్లి రాజమల్లవ్వ ఇటీవల మృతి చెందింది. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి ఓదార్చారు. 'నేనున్నా' స్వచ్ఛంద సేవా సంస్థ తరపున బియ్యం అందజేశారు. ఇక్కడ ఆర్‌బీఎస్ మాజీ మండలాధ్యక్షుడు విశారపు వెంకటేశం, జూలపల్లి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ లోక రవీందర్‌రెడ్డి, నాయకులు కొప్పుల శ్రీధర్, నల్లతీగల సతీశ్, సూర యోసఫ్, నల్లతీగల అంజయ్య, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

జీలకుంట ఫొటోగ్రాఫర్‌కు పురస్కారం

అవార్డు అందుకుంటున్న ఫొటో గ్రాఫర్ వీరేశం

ఓదెల, జూన్ 9: జీలకుంట గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం రాష్ట్ర ప్రభుత్వ పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీ నిర్వహించిన అఖిల భారత చిత్రకళా పోటీల్లో వీరేశం తీసిన ఛాయచిత్రం తృతీయ బహుమతి గెలుచుకుంది. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన 5వ ఎడిషన్ పోటీల్లో ఈ బహుమతిని గెల్చుకున్నట్లు పేర్కొన్నాడు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వీరేశంకు రూ.20వేల నగదుతో పాటు ప్రశంసా పత్రం అందుకున్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి బహిష్కరణ

రామగిరి, జూన్ 9: పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దాసరి శివకుమార్‌ను పార్టీ నుంచి బహిష్కరించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి, పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి తిప్పారపు సంపత్, పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు జెమిని గౌడ్, మంథని నియోజక వర్గ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ తెలిపారు. శివకుమార్ పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించగా సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఐదు నెలలుగా వ్యక్తిగత కక్షలతో గ్రామంలో అరాచకం సృష్టిస్తూ పార్టీకి తప్పుడు సమాచారం ఇస్తూ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ ఓ వివాహితను మోసం చేసిన కేసులో శివకుమార్ నిందితుడిగా ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

7న మాదిగల ఆత్మ గౌరవ కవాతు

రామగిరి, జూన్ 9 : జూలై7న దండోరా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో నిర్వహించనున్న మాదిగల ఆత్మ గౌరవ కవాతుకు తెల్ల చొక్కా నల్ల ప్యాంటుతో తరలిరావాలని ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు మంథని సామ్యెల్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు మంథని చందు మాదిగ కోరారు. రామగిరిలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు అంబాల రాజేందర్ మాదిగ, పొట్ల రమేశ్ మాదిగ, సిరిసిల్ల శంకర్ మాదిగ, పల్లె బాపు మాదిగ, మడిపెల్లి దశరథం, జిల్లా కార్యదర్శి కాసిపేట రాజయ్య, ఆవునూరి లింగమూర్తి, కాసిపేట పోషం, కన్నూరి రవి, శ్రీధర్, మాతంగి కుమార్, వడ్లకొండరాము,వడ్లకొండ రమేశ్ పాల్గొన్నారు

భక్తులతో కిక్కిరిసిన మల్లన్న ఆలయం

ఆలయంలో పట్నాలు వేస్తున్న భక్తులు

ఓదెల, జూన్ 9: ఓదెల మల్లికార్జునస్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. వచ్చే నెలలో జాతర ముగియనుండడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారిని దర్శనానికి భక్తులు గంటలపాటు బారులు తీరారు. కొందరు భక్తులు ట్రాక్టర్లలో ఏనుగు ఆకారంతో ఆలయానికి వచ్చి మొక్కు చెల్లించుకున్నారు. దాదాపు 10వేల పైబడి భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు అంచనా. భక్తులకు తాగునీరు, ఇతర ఇబ్బందులు రాకుండా ఆలయ సిబ్బంది జాతరలో తిరుగుతూ పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు సౌకర్యాలు కల్పించారు.

విద్యార్థులకు సన్మానం

జ్యోతినగర్, జూన్ 9: పదోతరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను పాలకుర్తి జడ్పీటీసీ, బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి సన్మానించారు. 'అమ్మనాన్నకు ప్రేమతో' పేరిట ఆదివారం ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లోని ఓ కన్వెన్షన్ హాల్‌లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రామగుండం నియోజకవర్గంలోని దాదాపు 400మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులతో హాజరుకాగా వారిని సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఇక్కడ బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు బాణాల స్వామి, కోడూరి రమేశ్, నవీన్‌గౌడ్, మిట్టపల్లి సతీశ్, కొమ్ము గట్టయ్య, గుండబోయిన భూమయ్య, సీనియర్ నాయకులు తోట కుమారస్వామి, కోమల మహేశ్, పైతరు రాజు, సుమంత్, స్వామి, ప్రవీణ్, పద్మ, సాగర్, అపర్ణ, మనోహర, విజయ, నరేశ్ ఉన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ఓదెల, జూన్ 9: హరిపురం గ్రామంలో ఆసరి శ్రీకాంత్ యాదవ్ వర్ధంతి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్స్ నిర్వహించి విజేతలకు ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. ప్రతి సంవత్సరం ఇక్కడ వాలీబాల్ టోర్నమెంట్ జరిపి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ. 5016ను బౌన్స్ టీం గెలవగా, రన్నర్‌గా దగడ టీం రూ.2016 గెల్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గ్యారవేని నాగరాజు, వేల్పుల ఐలయ్య, పర్వతాలు, మహేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ హైవేగా గుర్తించాలి

జూలపల్లి, జూన్ 9 : కాళేశ్వరం నుంచి మంథని, పెద్దపల్లి, జూలపల్లి డబుల్‌రోడ్డు ద్వారా చొప్పదండి, రామడుగు, గంగాధర మీదుగా కామారెడ్డి దాకా స్టేట్ హైవేగా గుర్తించాలని సామాజిక కార్యకర్త మారం తిరుపతియాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడారు. స్టేట్ హైవేగా ఎంపిక చేస్తే ఈ మార్గం వెంట ఉన్న గ్రామీణ ప్రాంతాలు అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు. ప్రజల సహకారంతో 'స్టేట్ హైవే సాధన' కమిటీ ఏర్పాటు చేసి కార్యాచరణ పనులు మొదలు పెడతామని వెల్లడించారు. సంతకాల సేకరణ పూర్తి చేసిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి స్టేట్ హైవే ఆవశ్యకతను వివరిస్తామని తెలిపారు. గతంలో ప్రజల భాగస్వామ్యంతో పాదయాత్ర చేసి, ఆమరణ దీక్షతో జూలపల్లికి డబుల్ రోడ్డు సాధించుకున్నామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ సర్కార్ రోడ్డు విస్తరణ పనులకు రూ. 19.20 కోట్ల నిధులు మంజూరు చేసినా అసంపూర్తిగా నిలిచిపోయాయని, నాణ్యతలో రాజీపడకుండా డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయించుకోడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఇక్కడ నాయకులు ఆవుల ఐలయ్య, మల్లెత్తుల నర్సయ్య, పుట్ట శ్రీకాంత్, మారం వెంకటేశం, కట్కం శ్రీకాంత్, ప్రశాంత్, మల్లెత్తుల మల్లేశం పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాల్లో జశ్వంత్‌కు 4500 ర్యాంకు

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 9: గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ మాచర్ల వేణు కుమారుడు జశ్వంత్ జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఓబీసీ కేటగిరీలో 4,500 ర్యాంకు సాధించగా, ప్రతిష్టాత్మక ఐఐటీలో సీటు లభించింది. జశ్వంత్ పదోతరగతి వరకు చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయం చదివాడు. ఇంటర్ నారాయణ విద్యాసంస్థలో పూర్తి చేశాడు. ఐఐటీలో సీటు సంపాదించడంపై జశ్వంత్‌తో పాటు తండ్రి వేణును గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి అభినందించారు.

అప్పుల బాధతాళ లేక..

ధర్మారం,జూన్9: కమ్మర్‌ఖాన్‌పేటకు చెందిన విలాసాగరం కనకయ్య(50) అప్పుల బాధతో ఆదివారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విలాసాగరం పద్మ,కనకయ్య దంపతులకు ఇద్దరు కూతుళ్లు, కుమారుడు సంతానం. కూతుళ్లకు వివాహాలు కాగా, కొడుకు ఉన్నత విద్యనభ్యసిస్తున్నాడు. కనకయ్య కూతుళ్ల వివాహం కోసం గ్రామంలో రూ. లక్షల్లో అప్పులు చేశాడు. అప్పు ఇచ్చిన వారి నుంచి కనకయ్యపై ఒత్తిడి పెరిగింది. అప్పు తీర్చే మార్గం లేక జీవితంపై విరక్తి చెంది ఇంటిలో ఎవరు లేని సమయంలో దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ టీ సత్యనారాయణ తెలిపారు. పోలీసులు గ్రామానికి వెళ్లి కనకయ్య మృతికి గల కారణాల వివరాలు సేకరించారు. మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పతకాలు

మంథని: పతకాలు సాధించిన క్రీడాకారులతో మాస్టర్లు

మంథని జూన్ 9: కరీంనగర్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంథనికి చెందిన జపాన్ షిటోరియో కరాటే అకాడమీ క్రీడాకారులు పతకాలు సాధించినట్లు కోచ్ కావేటి సమ్మయ్య తెలిపారు. పతకాలు సాధించిన వారిలో ఎం హాసిని, బండారి మణికంఠ, బీ అక్షయ, కీర్తన్, కొండ అశ్విని బాబు పతకాలు సాధించారు. విజేతలను అకాడమీ అధ్యక్షుడు పాపయ్య, రాష్ట్ర కాయ్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్, చైర్మన్ వసంత్ కుమార్, రాజిరెడ్డి, మొండయ్య ఇన్‌స్ట్రక్టర్ మూగ శివాని అభినందించారు.

జ్యోతినగర్, జూన్ 9: కరీంనగర్‌లోని ఆర్ బీఆర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో రామగుండంకు చెందిన జపాన్ షిటోరియో కరాటే అకాడమీ క్రీడాకారులు పతకాలు సాధించారు. ఎం గాయత్రి, సావిత్రి, సాయి పీ హార్దిక్, ధ్రువన్ సృష్టి, సునేహ సుల్తానా, వైష్ణవి విశ్వకర్మ, ఆశ్రిత, బీ సహస్ర, సాత్విక్, శ్రీవర్షిణి,, శివ కృష్ణ, వివేకానంద, శివాసిస్, విజయ్‌కృష్ణ పతకాలు సాధించిన వారిలో ఉనారు. వీరిని కోచ్ శ్రీనివాస్, కరాటే అకాడమీ ప్రెసిడెంట్ తరగపు శంకర్, సెక్రెటరీ ఎం రమేశ్, సీనియర్ ఇన్‌స్పెక్టర్స్ ఎస్ శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, నిదిశ్‌కుమార్, రోహిత్‌కుమార్, సంజన, శుభశ్రీ, అభిజ్ఞ, స్పందన క్లబ్ ప్రతినిధులు అభినందించారు.

జ్యోతినగర్: పతకాలు సాధించిన క్రీడాకారులతో మాస్టర్లు

ఘనంగా బోనాలు

జూలపల్లి : బోనం ఎత్తుకున్న నల్ల మనోహర్ రెడ్డి

సుల్తానాబాద్‌రూరల్,జూన్ 9: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పోచమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తొగర్రాయిలో ఎల్లమ్మతల్లి పట్నాలలో భాగంగా గౌడ కులస్తులు బోనాలతో ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి తరలి వెళ్లారు. చిన్నకల్వలలో గ్రామస్తులు పోచమ్మతల్లికి బోనాలు చేశారు. కార్యక్రమంలో ఉట్కూరి కొమురయ్యగౌడ్, కొత్తకొండ శ్రీనివాస్‌గౌడ్, బొంగోని శంకరయ్యగౌడ్, జొంగోని సదయ్యగౌడ్, ఉట్కూరి శ్రీనివాస్‌గౌడ్, గడ్డం రవి ఉన్నారు.

జూలపల్లి, జూన్ 9 : పెద్దాపూర్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ మడేలేశ్వరస్వామి బోనాల వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. భక్తులు బోనాలు దేవతామూర్తులకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బీఆర్ఎస్ నేత నల్ల మనోహర్‌రెడ్డి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. రజక సంఘం నాయకులు మనోహర్‌రెడ్డిని సన్మానించారు. ఇక్కడ సంఘం అధ్యక్షుడు అరికోళ్ల ఓదెలు, నాయకులు తీగల అశోక్‌గౌడ్, అరికోళ్ల శంకర్, మావురం రమేశ్, మావురం సంపత్, అరికోళ్ల వెంకటేశం, పున్నం చంద్రయ్య, పున్నం రాజయ్య, లింగయ్య, అంజయ్య పాల్గొన్నారు.

పాలకుర్తి, జూన్9: పాలకుర్తి మండలం గన్‌శ్యాందాస్‌నగర్ పంచాయతీలో రెండురోజులుగా శ్రీదేవీభూదేవీ సహిత బొడ్రాయి ప్రతిష్టాపన మొదటివార్షికోత్సవం, పొచమ్మబోనాలు వైభవంగా జరిగాయి. మాజీ సర్పంచ్ సూరసమ్మయ్యసునీత దంపతుల ఆధ్వర్యంలో గ్రామంలో బోనాలతో ఊరేగింపు చేశారు.

ఫెర్టిలైజర్ దుకాణం ప్రారంభం

ముత్తారం, జూన్9: లక్కారంలో మైదంబండ గ్రామానికి చెందిన ఎర్రం శేఖర్ ఏర్పాటు చేసిన వినాయక ఫెర్టిలైజర్ ఫెస్టిసైడ్స్, అండ్ సీడ్స్ దుకాణాన్ని మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి ప్రారంభించారు. రైతులు స్థానిక దుకాణంలో సరుకులు కొనుగోలు చేయాలని కోరారు.

పెంచికల్‌పేటలో కళాజాత బృందం ప్రదర్శన

కమాన్‌పూర్, జూన్ 9: మండలంలోని పెంచికల్‌పేట పరిధిలోని నందులపల్లెలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు ప్రభుత్వ పథకాలతో పాటు సామాజిక అంశాలపై ఆట పాటలతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాజాత ప్రదర్శన బృందం సభ్యులు కొండ్ర వెంకన్న గౌడ్, ఇల్లందుల మల్లేష్ గౌడ్, జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, బుర్ర శంకర్‌గౌడ్, సలెంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, కట్కూరి శ్రీవల్లి, జిన్నా రమా, కన్నూరి రేణుక, గ్రామస్తులు పాల్గొన్నారు.

జనావాసాల్లోకి జింక.. వెంబడించిన కుక్కలు

ధర్మారం, జూన్ 9 : నంది రిజర్వాయర్ మత్తడి వద్దకు ఆదివారం ఓ జింక దాహం తీర్చుకోవడానికి రాగా, కుక్కలు వెంబడించాయి. ఫారెస్ట్ అధికారులు జింకను పట్టుకునే ప్రయత్నం చేయగా తప్పించుకొని పారిపోయింది. నందిమేడారం శివారులోని సమ్మక్క-సారలమ్మ గద్దెలకు ఎదురుగా ఉన్న గుట్టలోంచి ఓ జింక దాహం తీర్చుకునేందుకు నంది రిజర్వాయర్ వైపునకు వచ్చింది. ఆ సమయంలో ఊర కుక్కలు వెంబడించడంతో అక్కడ మత్తడి నీటిలోకి వెళ్లింది. ఆ ప్రాంతంలోనే కుక్కలు దానిని వేటాడేందుకు ప్రయత్నించాయి. తప్పించుకునే దారిలేక జింక దాహం తీర్చుకొని అక్కడే ఉండిపోయింది. బొట్ల వనపర్తికి చెందిన కొక్కుల బాలకృష్ణ జింకను చూసి పెద్దపల్లి ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చాడు. ఫారెస్ట్ సిబ్బంది దానిని పట్టుకోవడానికి ప్రయత్నించగా అక్కడ నుంచి తప్పించుకొని సమీప గుట్టల్లోకి సురక్షితంగా పారిపోయింది. జింక ప్రాణాలతో సురక్షితంగా గుట్టల్లోకి వెళ్లి పోవటంతో ఫారెస్ట్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

ఎన్ఆర్ఐ దామోదర్ కృషి అభినందనీయం

ధర్మారం,జూన్9: కొత్తూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ (కెనడా) కొలుముల దామోదర్ యాదవ్ తన ఫౌండేషన్ ద్వారా పక్షుల సంరక్షణకు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ అన్నారు.ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ అధ్వర్యంలో రాష్ట్రంలో పక్షుల సంరక్షణకు గాను నీరు,ఆహారం అందించేందుకు ప్రత్యేకంగా తయారు చేయించిన స